నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com

తిరుమల నాత స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పూజా

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్ద రేవెల్లి గ్రామంలో గుట్టపై వెలిసిన తిరుమల నాత స్వామి ఆలయంలో ఆదివారం ఆ గ్రామానికి చెందిన ఆలయ కమిటీ చైర్మన్ సాగు వెంకట్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. గజస్తంభం,కార్యక్రమానికి ఈనెల 27న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి హాజరవుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కలిసిన బాలానగర్ వాసి

నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహబూబ్‌నగర్ జిల్లా ఓబీసీ బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చైర్మన్ తిరుపతి ,రబ్బానీ ,భాస్కర్ గౌడ్,శివ యాదవ్ జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా సమస్యల పైన చర్చించారు కేవలం మర్యాద పూర్వకంగానే కలిసి నట్లు తిరుపతి తెలిపారు. ఆయన స్పందించి మా సమస్యలను పరిష్కస్తానని హమీనిచ్చారు.



సమాజాన్ని సన్మార్గంలో పెట్టే కవిత్వం రావాలి

- జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

సామాన్యుల్ని చైతన్యపరిచేలా, ప్రభుతకు సూచనలిచ్చేలా, సమాజాన్ని సన్మార్గంలో నడిపించేలా ఉత్తమ కవిత్వం మన కవుల నుంచి మరింతగా రావాల్సి ఉందని జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాహితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.పాలమూరు జిల్లా మొదటి నుంచి కవులకు, పండితులకు,రచయితలకు, కళాకారులకు ప్రసిద్ధమైనదని ఆమె అన్నారు. కష్టజీవుల, సామాన్యుల నిజమైన గొంతుక అసలైన కవిత్వం అని తెలంగాణ సాహితీ సలహాదారు సుభాషిని అభిప్రాయపడ్డారు. ప్రపంచ సాహిత్యాన్ని అధ్యయనం చేసినప్పుడే మరింత ఉత్తమ కవిత్వం వస్తుందని ఆమె అన్నారు. అనంతరం తెలంగాణ సాహితి సలహాదారు పరిమళ ఆధ్వర్యంలో సమ్మేళనం జరిగింది.జిల్లాకు చెందిన పలువురు కవులు తమ కవితల్ని వినిపించారు. తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పోలు యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన్ ,జిల్లా అధ్యక్షులు ఎండి. ఖాజా మైనద్దీన్, సంఘ గౌరవాధ్యక్షులు సురభి జగపతిరావు, కార్యదర్శి కాళిదాసు, ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

రాజ్యాంగం ద్వారానే ప్రజలకు ఆత్మ గౌరవం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రజలకు హక్కులు ఆత్మగౌరవం లభించిందని మత కుల పెద్దలు అన్నారు. ఆదివారం టి ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో దావత్ ఏ ఇఫ్థార్ -సబ్బండ వర్గాల సమ్మేళనం నిర్వహించారు. మహబూబ్ నగర్ పట్టణంలోనే స్థానిక టీఎఫ్ టీయు కార్యాలయంలో రాజ్యాంగ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో దావత్ ఇస్తారు సబండ వర్గాల సమ్మేళన సభ లో ముస్లిం మత పెద్దలు, దళిత,గిరిజన, క్రైస్తవ మత పెద్దలు ప్రసంగించారు.అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగము భారతదేశంలోని ప్రజలందరికీ హక్కులు ఆత్మగౌరవాన్ని కల్పించిందని కొనియాడారు. అణగారిన ప్రజలు ఆత్మగౌరవంతో జీవించడానికి జీర్ణం చేసుకోలేని భూస్వామి అగ్రకుల ద్రహంకారులు అధికారంలోకి వచ్చి రాజ్యాంగాన్ని మారుస్తామనడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశ సంపదను సహజ వనరులను మల్టీనేషన్ కంపెనీలకు కట్టబెట్టడం కొరకు పూనుకుంటున్నాయన్నారు. వీటిని మేధావులపై రాజకీయ పార్టీలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. గుజరాత్ లో ముస్లిం మైనార్టీలపై, మణిపూర్ లో క్రిస్టియన్ మైనార్టీలపై జాతి అన్న మారణ హెూమం సృష్టించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం ఖలీల్, ఎంఆర్జేపీసీ కన్వీనర్ హనీఫ్ అహమ్మద్, రాజ్యాంగ రక్షణ కమిటీ కన్వీనర్ ఉన్నోడ అంజన్న, కోకన్వీనర్ రవి నాయక్, ముఫ్తి రెహమాన్, మౌలానా నాసర్ , సుందర్ పాల్, ఎమ్మార్పీఎస్ పరమేష్ , పాతూరు రమేష్, డిటిఎస్ నాయకులు వెంకటేష్, నరసప్ప, టీపీఎస్ నాయకులు బుచ్చారెడ్డి వారు, ఏఐటీయూసీ కార్యదర్శి రామ్మోహన్, కార్మిక సంఘాల నాయకులు విజయ్ కుమార్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన్యం కొండలులో శోభాయాత్ర

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా పద్మశాలి సంఘం మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా అమ్మవారికి చీర, సారే, ఒడిబియ్యం అందించారు.. ఉదయం పద్మావతి కాలనీ కమాన్ నుండి బైక్ ర్యాలీ, అశోక్ టాకీస్ నుండి వన్ టౌన్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో సాంప్రదాయ దుస్తులతో మేళ ,తాళాలతో ,భజన కోలాటలతో నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చీర,సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పం అనంత రాములు, బిజ్జ శంకర్, సూర ప్రతాప్, దాసు వెంకటేష్, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, కోడి సుకుమార్, భాస రామస్వామి,పల్లాటి తారకం,కడుదాసు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పల్నాటి బాలరాజు, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్, నీలి కిషోర్, వాసి రాజు, మహిళా కమిటీ విజయలక్ష్మి, రేణుక, స్వరూప, సదాలక్ష్మి, ఉమాదేవి, రమాదేవి, మానస,పూజ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

కల్వరి ఎంబీచర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో పాం సండే వేడుకలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కల్వరి మెన్నోనైట్ బ్రదరన్ చర్చి కౌన్సిల్ ఆధ్వర్యంలో పాం సండే (మట్టల ఆదివారం) వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు ఈతమట్టలతో ఊరేగింపు శాంతి ర్యాలీ నిర్వహించారు. ముందుగా కల్వరి చర్చి ప్రధాన ద్వార నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పాతబస్టాండ్, క్లాక్ టవర్, అశోక్ టాకీస్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, తెలంగాణ చౌరస్తా మీదుగా క్రీస్తు గీతాలు ఆలపిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఏసుప్రభువు రెండువేల సంవత్సరాల క్రితం క్రైస్తవులకు పవిత్రమైన యేరుషలేమంలో ప్రవేశించిన సంఘటనను జ్ఞాపకం చేసుకుంటూ ఈ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంబీ చర్చి చైర్మన్, సీనియర్ పాస్టర్ రెవరెండ్ ఎస్.వరప్రసాద్, వైస్ చైర్మన్ బీఐ.జేకబ్, కార్యదర్శి జేఐ.డేవిడ్, కోశాధికారి టీపీ. స్టీవెన్, సహాయ కోశాధికారి టైటస్ రాజేందర్, సంఘ కార్యవర్గం పాల్గొన్నారు.



హోలీ రంగుల కేళీ

- ప్రకృతి పండుగలలో హోలీ ప్రథమం
- చిన్న, పెద్దల రంగుల పాటలు
- కుల మతాలకు అతీతంగా సంబరాలు
- గ్రామీణ మహిళల్లో ఆనందోత్సవాలు
- ఎన్నికలవేళ రాజకీయ నాయకులు సైతం హోలీస్ సంబరాల్లో

చిన్న పెద్ద స్త్రీ, పురుష భేదం లేకుండా అన్ని సామాజిక వర్గాలు అత్యంత సంతోషంగా జరుపుకునే ఏకైక పండుగ హోలీ. హోలీ అనగానే మనకు ప్రకృతి ప్రసాదించిన రంగులు గుర్తుకు వస్తాయి. రసయానికి పదార్థాల వాడకం పెరిగి అనేక రుగ్మతలు వస్తున్న తరుణంలో ప్రకృతి ఇచ్చిన రంగులను వాడటం ద్వారా వ్యాధులను నివారించవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఎన్నికలవేళ రాజకీయ నాయకులు సైతం హెూలీ పండుగను అత్యంత ప్రాధాన్యతగా జరుపుకుంటున్నారు. కులమతాలకతీతంగా జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ప్రాంతాల్లోనే అధికంగా జరుపుకోవడం విశేషం.



నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

క్షణం తీరిక లేకుండా నిత్యం వ్యాపారం విధినిర్వహణ ఉద్యోగ బాధ్యతలు ఉంటున్న వారికి హోలీ పండుగ ఊరటనిస్తుంది. సకుటుంబ సపరివారంగా అందరిని సుఖసంతోషాలతో కలిపే పండుగ హోలీ. హోలీ పండుగ వచ్చిందంటే చాలు వయసు స్త్రీ, పరుష తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలాల్సిందే. కులమతాల కతీతంగా రంగుల్లో ముద్ద కావాల్సిందే. అయితే అమాయక ప్రజలు రసాయనిక చర్ల వల్ల జరిగే నష్టాలను తెలియక కృత్రిమరగులను చల్లుకొని ప్రాణం మీదికి తెచ్చుకుంటారు. కొంతమంది దృష్టిలోపం చర్మవ్యాధులు వచ్చి చనిపోయిన వారు ఉన్నారు. అందుకే ప్రకృతి మనకు ఇచ్చిన రంగులను చల్లుకొని ఆనందంగా గడుపుకోవాలని పలువురు మేధావులు తమ సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా లంబాడీలు చెంచులు సాంప్రదాయం ప్రకారం ముత్యాలు చేస్తూ పాటలు పాడుతారు. పిల్లలు యువతీ యువకులు వాటర్ గన్స్ తో రంగులను పిచికారి చేస్తూ



కేరింతలు పెడతారు. చక్కెర బిల్లలు కుడుకలు మాలలు ధరించి ఆనందంగా పన్నులు జరుపుకుంటారు. పసుపు శెనగపిండి. 1:2 నిష్పత్తిలో కలిపి మొదట జల్లడ పట్టాలి. కలిపిన మిశ్రమం సహజత్వం కోల్పోకుండా ఉండేలా చూడాలి. ఈ రెండు కలిపిన మిశ్రమం చేత వచ్చిన రంగులను వేద జల్లి తమ ఆనందాన్ని పంచుకుంటారు. మరికొందరు ఎర్రటి మందార పూలు తీసి ఆరబెట్టి పొడిచేస్తారు. ఈ పొడిని శనగపిండి కుంకుమతో కలిపి ఎర్రటి రంగులు తయారు చేస్తారు. ఎలాంటి ఇతర సమస్యలు లేకుండా రంగుల హోలీకి ఈ రంగు ఉపయోగపడుతుంది. బీట్రూట్ లో ఉండే సహజమైన ఎదుటి రంగుతోను రంగును తయారుచేస్తారు. మొదట బీట్రూట్ ను ఉడకబెట్టి రంగు లు తయారు చేస్తారు. ముఖ్యంగా బియ్యపు పొడి గోరింటాకు కలపడం ద్వారా వచ్చే ఆకుపచ్చ కలర్ సైతం ఎలాంటి నష్టాన్ని కలిగించదు. కాఫీ పొడి తోను రంగును తయారు చేస్తారు. ఇటువంటి రంగులు వాడటం ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.



ఎన్నికలవేళ

మహబూబ్‌నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడింది. ముఖ్యంగా ఒకవైపు పండుగ ఉత్సాహం మరోవైపు ఎన్నికల వాతావరణంతో రంగుల కలగా గ్రామాలు మారుతున్నాయి. రాజకీయ నాయకులు గ్రామాలకు వచ్చి ఓటర్లను ప్రత్యక్షం చేసుకుంటారు. ప్రజలతో కలిసి వారి ఆవ భావాలు పంచుకుంటారు.

సహజ గుణం కలిగిన రంగులనే వాడాలి

సహజ గుణం కలిగిన రంగులనే హోలీ సందర్భంగా ఉపయోగించాలి. ముఖ్యంగా రసాయనిక రంగులను వాడితే ప్రమాదకరం. రంగులు చల్లితే కండ్లు పోయే అవకాశాలున్నాయి. అందుకే మోదుగు పూలు బీట్రూట్ తదితర పదార్థాలతో తయారుచేసిన రంగులనే వాడాలి. అదేవిధంగా వాతావరణ కాలుష్యాన్ని ఆపాలి. ప్రజలు సైతం వారి వారి ప్రాణాలను కాపాడుకోవాలి.

డాక్టర్ మాణిక్యాల చిన్నయ్య, అనిత కేర్ ఆస్పత్రి

సకాలంలో మూల్యాంకనం పూర్తి చేయాలి

- క్యాంపు అధికారి
- ఇంటర్ బోర్డు అధికారి చే సందర్శన
- ప్రశాంతంగా కొనసాగుతున్న స్పాట్ వ్యాల్యుయేషన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపు లో వివిధ సబ్జెక్టుల వారు మూల్యాంకనాన్ని సకాలంలో పూర్తి చేయాలని క్యాంప్ అధికారి జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. ఆదివారం నాడు నాలుగవ లో బాటనీ, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టుల ప్రారంభం సందర్భంగా ఎగ్జామినర్లకు, స్క్రూటినైజర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు అతి జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. నిబంధనల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యుయేషన్ క్యాంపును ఇంటర్ బోర్డు అధికారి శ్రీ. రవూఫ్ గారు సందర్శించారు. క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యువేషన్ అధికారుల వివిధ రిజిస్టర్లను, వసతులను, పని తీరును పరిశీలించి ఎగ్జామినర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. నాలుగవ స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, డ్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటీన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు క్యాంపు అధికారి తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటించాలని ఉదయం 10 గం. ల నుండి సాయంత్రం 5 గం. ల వరకు ఉదయం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను ఛీఫ్ ఎగ్జామినర్ల వద్ద



ఉంచాలన్నారు. మూల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు.ఈ సమావేశంలో ఛీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్లు భగవంత చారి,ఉమా మహేశ్వర్, అధ్యాపకులు ప్రసన్నరాణి, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంపచెట్లో 'ఉపాధి కార్యాలయం'

- కంపచెట్లో మూసుకుపోయిన ఉపాధి కార్యాలయం.
- పచ్చదనం..పరిశుభ్రత ఎక్కడ..?
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం పచ్చదనము పరిశుభ్రత కార్యక్రమం గతంలో నుండి నిర్వహిస్తున్నారు. చెత్తాచెదారం మరుగుదొడ్లు ఎక్కడికక్కడ శుభ్రం చేసేది ఉపాధి హామీ కూలీలు కానీ మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయం చుట్టూ కంపచెట్లు పెరుగుతూ చెత్తాచెదారం పేరుకుపోవడంతో చేపల కంపాసన రావడంతో పలువురు ఇబ్బందులకు గురౌతున్నారు. ఉపాధి హామీ కూలీలు తమ ఆధీనంలో ఉన్నప్పటికీ తన కార్యాలయం చుట్టూ శుభ్రం చేయించుకోలేకపోయారు. ఈత సంఘం గతంలో నుంచి అలాగనే కొనసాగుతుంది. అధికారులు మొక్కుబడిగా కార్యాలయానికి వస్తారు. వెళ్లిపోతారు.తన చుట్టూ ఉన్న చెత్తాచెదారాన్ని మరిచిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న చెత్తచెదారాన్ని తొలగిస్తే శుభ్రంగా ఉంటుం దని ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రయాణికులు ప్రజలు తెలిపారు. బాలానగర్ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న బీటీ రోడ్డుపై ప్రతి శుక్రవారం జరిగే సంత జరుగుతుంది. ఇక్కడికి పెబ్బేర్,గద్వాల, కొల్లాపూర్, అమరచింత పలు మండలాలకు చెందిన చేపల విక్రియదారులు చేపలు తెచ్చి ప్రతి శుక్రవారం విక్రయిస్తారు. దురుగందన వాసన ఎదగడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ చాపల మార్కెటును ఇంకా కాస్త కొంత దూరం ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట వేదిక నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దీవిటిపల్లి డబుల్ ద్రమ్ అభివృద్ధి పోరాట వేదిక నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొవడం జరిగిందని ఆ కమిటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ,కడియాల మోహన్ లు తెలిపారు ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ దీవిటి పల్లి డబల్ బెడ్ రూం దగ్గర ఉన్నటు వంటి సమస్యలు పరిస్కారం కొరకు ఈ కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఇక్కడ 1024 ఇండ్లు ఉన్నాయని సుమారు 1500వందల మంది నివసిస్తున్నారని, వారికి రేషన్ షాప్ లేదన్నారు. రోడ్డు అస్తవ్యస్థంగా ఉందనిన్నారు. అంగన్వాడీ సెంటర్ ఆశ కార్యకర్త ను నియమించాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

గౌరవ అధ్యక్షులు గా తాటికొండ రాములు, అధ్యక్షులు ఎల్లంగారి సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అంబదాస్, వర్ధ గాలన్న, రాజ్ కుమార్, మరో ముగ్గురు ప్రధాన కార్యదర్శిగా కడియాల మోహన్ సహాయ కార్యదర్శు లు గడ్డమిది గోపాల్, ప్రశాంత్, వెంకటేష్ గుప్త, యాదగిరి, మరో ముగ్గురు.సలహాదారులు నల్లవెల్లి కురుమూర్తి, కేశవులు, రామ్మోహన్, రాఘవేందర్ గౌడ్,కోశాధికారి రవిశంకర్, ఉప కోశాధికారి వాజేందర్,ఆర్గనేజింగ్ కార్యదర్శులుగా,ప్రచార కార్యదర్శులు, సాంస్కృతిక విబగము, మరియు కమిటీ సభ్యులుగా మొత్తం73 మందితో నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాఘవేందర్ యాదవ్, అదివిష్ణు, నరేష్ ,యాదయ్య ,సంజయ్ కుమార్, భానుప్రసాద్, జహంగీర్, నవాబ్ ఖాన్, శశి, ఆనంద్ పాల్గొన్నారు.

పాలమూరు ఎంపీగా అరుణమ్మ ను గెలిపించుకుంటాం





జడ్చర్ల : పాలమూరు ఎంపీగా అరుణమ్మ ను గెలిపించుకుంటామని బీజేపీ నాయకులు ఎర్ర బాలవర్ధన్ గౌడ్ అన్నారు.మహబూబ్ నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో ఆయన బిజెపి పార్టీలో చేరారు.ఈ సందర్భంగా బాల వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు దేశ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పాలమూరు ఎంపీగా డీకే అరుణమ్మను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాపోతుల శ్రీనివాసులు, సాహితీ రెడ్డి కార్యకర్తలు ఉన్నారు.

బాలానగర్ : దేశం కోసం నరేంద్ర మోడీ పాలన లో భారతదేశం శశ్యామలంగా నడుస్తుందని పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ అన్నారు ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో పలువురిని పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మండల పరిధిలోని మూర్తి ఘనపూర్ గ్రామంలో ఇరువురి పార్టీల నుండి అభ్యర్థులను యువకులను పార్టీలోకి ఆహ్వానించారు .బాలనగర్ మండల పరిధిలోనిమొత్తిగాణపూర్ గ్రామంలో ఇతర పార్టీల నుండి భారీగా భారతీయ జనతా పార్టీలో చేరారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దేశం కోసం నరేంద్ర మోడీకి ఓటు వేయాలని ఇవే గల్లి రాజకీయాలు కావని ఢిల్లీ రాజకీయాలని ఆమె అన్నారు.కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు మహేష్ యాదవ్, రాజు పార్టీ కార్యకర్తలు శివ యాదవ్ బ్యాగరి రాజు మల్లేష్ యాదవ్, ఇంద్రారెడ్డి,రాఘవేందర్ గౌడ్ . అనిల్ యాదవ్,చంద్రకాంత్ యాదవ్, కిషోర్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ ,కటికే రాజు ,కటికే జంగజి అమనందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ గ్రామ పంచాయతీలో గల అంజమ్మ గడ్డ తండాలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ఆవరణలో పలు ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని జెడ్పిటిసి సభ్యులు కాత్రావత్ మోహన్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు విస్లావత్ సునీత శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని అప్పుడే వారికి మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అంజమ్మ గడ్డ తండా, పరిసర ప్రాంత తండాల గిరిజన మహిళలు, గిరిజన యువకులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వేడి నూనె మీద పడి చిన్నారి మృతి..

- నాగర్ జిల్లా వెల్దండ మండలం బండోనిపల్లిలో ఘటన
- ప్రమాదవశాత్తు సిలిండర్ పైపు తగలడంతో..

నవతెలంగాణ-వెల్దండ

వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన అర్జున్ కొడుకు జయదేవ్(3)పై వేడి నూనె పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే అర్జున్ జాతరలలో తినుబండారాల దుకాణం ఏర్పాటు చేసి జీవనం సాగిస్తున్నాడు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో తినుబండారాల దుకాణం ఏర్పాటు చేసి తినుబండారాలు చేసేందుకు శనివారం సాయంత్రం పోయిపై నూనె మరిగిస్తున్నారు. వేడి నూనె ఉన్న కళాయికి ప్రమాదవశాత్తు సిలిండర్ పైపు తగలడంతో సమీపంలో ఆడుకుంటున్న చిన్నారి జయదేవ్‌పై వేడి నూనె పడింది. దీంతో తల, చాతి, చేతులు తదితర భాగాలు పూర్తిగా కాలిపోవడంతో చికిత్స పొందుతూ ఆదివారం జయదేవ్ మృతి చెందాడు.

మెడికల్ క్యాంపులో రోగుల పరిశీలన

- తహసీల్దార్ అబ్రహాం లింకన్



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని దంతనూర్ గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహించిన హెల్త్ మెడికల్ క్యాంపుని ఆదివారం తహసీల్దార్ అబ్రహాం లింకన్ పరిశీలించారు.గ్రామంలో విష జ్వరాలతో బాదపడుతూ అనారోగ్య బారిన పడ్డ రోగులను పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. క్యాంపులో వైద్య బృందం ఎలా సహకరిస్తున్నారని తెలిపారు.మందుల పంపిణీ సక్రమంగా ఉందా అనే అంశాలపై అడిగి రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారిని డాక్టర్ భవాని రెడ్డి,డాక్టర్ రతన్ కుమార్,మండల హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఎంపీఓ పుష్ప, పంచాయితీ కార్యదర్శి విక్రమ్ గౌడ్,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు ఉన్నారు.

అంగన్వాడి టీచర్ కు ఆర్థిక సాయం



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పాన్గల్ మండలం అన్నారం సెక్టార్ షాగాపూర్ గ్రామ అంగన్వాడి టీచర్ అలివేల ఈనెల 19వ తేదీన పోషణ పక్వాడ్ , ఫ్యామిలీ సర్వే హాజరవుతున్న సందర్భంలో కొత్తపేట స్టేజి దగ్గర బైక్ పైనుంచి క్రిందపడి తలకు బలమైన గాయమై హైదరాబాద్ గచ్చిబౌలి ఏఐజి హాస్పిటల్లో చికిత్స పొందుత ఉంది. అలివేల కుటుంబాన్ని వనపర్తి జిల్లా తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో. అలివేల వైద్య ఖర్చుల నిమిత్తం 1,34,700 వేల రూపాయలను. అలివేల భర్త పరంధాములు, కూతురు పల్లవి లకు ఏఐజి హాస్పిటల్లో సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు. జిల్లా ఉపాధ్యక్షులు. బొబ్బిలి నిక్సన్. జిల్లా సహాయ కార్యదర్శులు, ఆర్ఎస్ రమేష్, సూర్యవంశం రాము, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ. జిల్లా ఉపాధ్యక్షులు కవిత. జిల్లా నాయకురాలు శారద ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ సీఐటీయూ, కార్మిక సంఘం కార్మిక హక్కుల కోసం. కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని అన్నారు. గాయపడినటువంటి టీచర్ కు ఆర్థిక సహకారం అందించిన వనపర్తి జిల్లా అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ కు సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

ప్రశాంతంగా హోలీ జరుపుకోవాలి

- వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు



నవతెలంగాణ- వనపర్తి

హోలీ పండుగను ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అలజడలు అరాచకాలు గొడవలు చేయకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం రావు , వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు సోమవారం దేశవ్యాప్తంగా నిర్వహించు కుంటున్న హెూలీ పండుగను వనపర్తి పట్టణంలో పాటు వనపర్తి సర్కిల్ పరిధిలోని గ్రామాలల్లో మండలాలలో రాజకీయ పార్టీల నాయకులు యువకులు, విద్యార్థులు, మహిళలు, ప్రతి ఒక్కరు హోలీ సంబరాలను ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా నిర్వహించి శాంతి భద్రతలకు విఘాతం కలవకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పాటించాలని అన్నారు. హెూలీ సందర్భంగా యువకులు మద్యం సేవించి విచ్చలవిడిగా రోడ్ల పైన త్రిబుల్ రైడింగ్ ద్విచక్ర వాహనాలను నడుపుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు, అంతేకాక హెూలీ పండుగ సమయానికి పూర్తి చేయాలని ఆ తర్వాత స్నానాలకు వెళ్లాలనుకున్న చిన్న పిల్లలు చెరువులలో కుంటలలో కి స్నానాలకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్త పాటించాలని వారు పిలుపునిచ్చారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న వనపర్తి అభివృద్ధి కోసం శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి కృషి చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా యువత తగు జాగ్రత్తతో ఈ పండుగను జరుపుకోవాలని సీఐ కోరారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



నవతెలంగాణ -చిన్నంబావి

మండలం దగడపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామ సర్పంచ్ పోతుగంటి సువర్ణ ,ఉప సర్పంచ్ కొమ్ము గంగాధర్, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపనకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచు సువర్ణ ఉపసర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆయన దిశా నిర్దేశం చేస్తూ రాజకీయ అధికారం తోనే సామాజిక ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయని అంటరానితనం పోయి కుల నిర్మూలన సాధ్యమవుతుందని ఆయన అన్నారు. అంటరానితనం వెంటాడిన విద్య అనే ఆయుధంతో చదువుకొని ప్రపంచమే గర్వించేలా నాడు భారతదేశానికి లౌకిక ప్రజాస్వామ్య భారతరాజ్యాంగాన్ని రూపొందించి మార్గం నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడుఅంబేద్కర్ అని ఆయన ను కొని యాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కురుమయ్య ,శంకర్ ,దర్గా వెంకటస్వామి, బాలపీరు, శ్రీమంతుడు,స్వామినాథ్ ,బాల చంద్రుడు, కాసిం, స్వామి, కురుమయ్య, శివ,శ్రీను, శ్యాంసుందర్, విష్ణు, విధాత, గంగారాముడు,రామచందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

వైభవంగా శ్రీ రంగనాథుని రథోత్సవం

- హాజరైన ఎమ్మెల్యే మెగా రెడ్డి, చిన్నారెడ్డి



నవతెలంగాణ-పెబ్బేరు

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ ఆలయం నందు శ్రీ రంగనాయక స్వామి రథోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి రంగనాయక ఆలయ సంస్థానాదీశులు శ్రీ రాజా కృష్ణదేవరావు, జి.ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. ముందుగా శ్రీ రంగనాయక స్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి తధానంతరం సంస్థానాదీశులు రాజా కృష్ణదేవరావ్ రథోత్సవ గొలుసు పట్టి లాగి ఈ యొక్క రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రథోత్సవంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వర్గ పోరు

- చేరికలు వద్దంటున్నా ఎమ్మెల్యే మెగా రెడ్డి వర్గం చేరికలను ప్రోత్సహిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి వర్గం
- పెబ్బేరు మండలం రంగాపూర్ లో చేరికలకు అడ్డు తగిలిన కాంగ్రెస్ శ్రేణులు







నవతెలంగాణ- పెబ్బేరు

అమరుల త్యాగాలకు పోరాటాలకు దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమేర్పడ్డాక రెండు పర్యాయాలు కేసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వలేదు. 10 సంవత్సరాల పాటు ప్రతిపక్షంలో ఉండి అధికార పార్టీతో పోరాడుతూ ఎన్నో ఇబ్బందులు పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అందుకు ముఖ్యంగా పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలే కీలకం. వనపర్తి నియోజకవర్గ విషయానికి వస్తే సీనియర్ నాయకులుగా ఉన్న చిన్నారెడ్డి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నించారు. ఒకానొక సమయంలో చిన్నారెడ్డికి టికెట్ కేటాయించినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం సర్వే ఆధారంగా తూడిమేగా రెడ్డికి తిరిగి టికెట్ కేటాయించారు. దీంతో చిన్నారెడ్డి, మెగా రెడ్డి వర్గాలుగా ఏర్పడ్డాయి. వనపర్తి నియోజకవర్గం లో తిరుగులేని ఆధిపత్యం లో ఉన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో ఓడించి మేఘారెడ్డి సత్తా చాటారు. అందులో ప్రధాన భూమిక పార్టీ కార్యకర్తలే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. చిన్నారెడ్డి వర్గం ఎన్నికల్లో సక్రమంగా పనిచేయలేదని మెగా రెడ్డి వర్గం ఆరోపించింది. ఎమ్మెల్యేగా మేగారెడ్డి గెలుపొందాక చిన్నారెడ్డి వర్గం మౌనం వహించింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చిన్నారెడ్డి సీనియార్టీని గుర్తించి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా పదవి ఇచ్చింది. అప్పటినుండి చిన్నారెడ్డి వర్గం దూకుడు పెంచింది. నియోజకవర్గంలో పాటు పెబ్బేరు మండలంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న వారిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది. రాష్ట్రవ్యాప్తంగా చేరికలు జరుగుతున్నాయి కాబట్టి వనపర్తి నియోజకవర్గం లో కూడా పార్టీ బలోపేతం కోసం చేరికలను ప్రోత్సహిస్తున్నట్లు చిన్నారెడ్డి వర్గం చెబుతుంది. కానీ కష్ట కాలంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని మెగా రెడ్డి వర్గం భావిస్తుంది. ఒకవేళ పార్టీలో చేర్చుకోవాలంటే ఆ గ్రామాల్లోని కార్యకర్తల అభిప్రాయాలను తీసుకొని చేర్చుకోవాలని సోషల్ మీడియా ద్వారా చిన్నారెడ్డి దృష్టికి తీసుకువస్తున్నారు. కానీ చిన్నారెడ్డి వర్గం మాత్రం అదేమీ పట్టనట్లుగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చిన్నారెడ్డి సైతం అధికార పార్టీ నాయకులు నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ విషయాలను మర్చిపోయి పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన టీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్లో చేర్చుకోవడం సరైంది కాదు అని మెగా రెడ్డి వర్గం అంటుంది. కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని పార్టీలో చేర్చుకోవాలని మెగా రెడ్డి వర్గం అంటుండగా చిన్నారెడ్డి వర్గం మాత్రం పార్టీ బలోపేతం కోసం చేరికలను ప్రోత్సహిస్తున్నారు. తాజాగా ఆదివారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తో పాటు గ్రామంలోని టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చేరికలను అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని ఎలా చేర్చుకుంటారని తమపై కేసులు పెట్టి వేధించిన వారిని చేర్చుకోవడం సరైనది కాదని వాగ్వివాదానికి దిగడంతో పాటు తోపులాటలకు సైతం దారి తీసింది. ఈ పర్యాయవాసాలు రాబోయే కాలంలో ఎలాంటి పరిస్థితులకు దారితీస్తాయో చూడాలి. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇక్కడ నెలకొన్న వర్గ పోరును ఎలా పరిష్కరిస్తుందో చూడాలి.

విష జ్వరాలు ప్రబలకుండా చికిత్సలు చేయండి

- ఎమ్మెల్యే జిఎంఆర్

నవతెలంగాణ - మదనాపురం

విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు సరైన చికిత్సలు చేయాలని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి స్థానిక వైద్య అధికారులను ఆదేశించారు.మండలంలోని దంతనూర్ గ్రామంలో ఆదివారం హెల్త్ క్యాంపును సందర్శించి మాట్లాడారు. విష జ్వరాలు రావడానికి గల కారణాలు, నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాధితులకు అవగాహన కల్పిస్తూ సరైన వైద్యాన్ని అందించాలన్నారు.అవసరమైన మందులు అందుబాటులో లేకపోతే ఉన్నత అధికారులకు తెలిపి అందజేయాలని సూచించారు.దంతనూర్ గ్రామంలో రోగులతో మాట్లాడుతూ మనో ధైర్యానిచ్చారు. జ్వరాలతో పాటు కీళ్ల నొప్పులు ఉన్నవారు వైద్య సిబ్బందిని సంప్రందించాలని వెల్లడించారు .అనంతరం కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుటుంబాన్ని పరామర్శించారు.



కార్యక్ర మంలో మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ,నాయకులు మహదేవన్ గౌడ్ ,సాయిబాబా ,తిరుపతి రెడ్డి, దంతనూర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి వెంకటన్న, రాజవర్ధన్ రెడ్డి,గొల్ల నరసింహులు, మన్యంసాగర్,అనిల్, నరేష్ ,శ్రీనివాస్, యుగెందర్,నాగరాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

కొత్త మాధవరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ- చిన్నంబావి

మండల కేంద్రంలో కెఎంఆర్ ట్రస్టు చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబలి మరియు చలివేంద్రం ఏర్పాటు చేసి కొత్త కళ్యాణ్ కుమార్ కుమారుడు కొత్త అనుసుజాత్, కూతురు కొత్త అనిహిత ల చేతుల మీదుగా అంబలి మరియు చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం కళ్యాణ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు చంద్రశేఖర్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.నిరుపేదలకు అండగా నిలిచే కొత్త కళ్యాణ్ కుమార్ మండల ప్రజలకు ప్రజా సేవలో కొనసాగుతూ చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ అదేవిధంగా నిరుపేద విద్యార్థులకు, ఆర్థికంగా వెనకబడ్డ కుటుంబాలకు చేదోడుగా నిలుస్తూ కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని గత రెండేళ్లుగా మండల కేంద్రంలోప్రజలకు అంబలి కేంద్రం ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేస్తున్నారని, వెల్టూరు గ్రామంలో కే ఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సదుపాయాన్నిఏర్పాటు చేయడం జరిగిందని పలు దేవాలయాలకు దాతగా ఉంటూ.. సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని మునుముందు మరెన్నో సేవ కార్యక్రమాలను చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కొత్త కళ్యాణ్ కుమార్ జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి అంబలి తాగునీటి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంఆర్ ట్రస్ట్ సభ్యులు, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



దైవ చింతనతోనే సన్మార్గం

- ప్రముఖ వ్యాపారవేత్త బాల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

దైవ చింతనతోనే సన్మార్గంతో పాటు ముక్తి మార్గం లభిస్తుందని, ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు ప్రేమ, శాంతి, దయాగుణం కలిగి ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త, ప్రజా నాయకులు బిల్లం బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి అంజనేయస్వామి దేవాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త బిల్లం బాల్ రెడ్డి, మాధవి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో వివిధ ప్రాం తాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు పూజలు నిర్వహించారు. దేవాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త బాల్ రెడ్డి మాధవి దంపతులు స్వామి వారికి అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి కూతురు పప్పుల అనిత, పప్పుల శ్రావణ్ రెడ్డి, వివిధ గ్రామాల భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పూజారులకు సన్మానం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా జియగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ వీణదరి పూజారులకు, అన్నదానం కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములైన వారికి శాలువాలు కప్పి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నం సింహారెడ్డి, ఆలయ పూజారులు శివ, సంతోష్, నరహరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంగనాయక స్వామి బ్రహోత్సవాలు

- మాజీ ఎంపి రావుల.చంద్రశేఖర్ రెడ్డి సందడి

నవతెలంగాణ- వనపర్తి

శ్రీరంగపురం రంగ నాయక స్వామి బ్రహెూత్సావాలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని సందడి చేశారు. ఆదివారం దేవస్థానానికి చేరుకున్న రావులకు ఆలయ మర్యాదలతో పూజారులు ఘనంగా స్వాగతం పలుకగా ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వనపర్తి సంస్థానదీశులు కృష్ణదేవరాయలను రావుల సత్కరించారు. తేరు లాగి భక్తులను ఉత్సాహపరిచారు. జాతర సందర్భంగా ఆలయ పూజారులను, శ్రీవారి సేవకులు సితార, వేంకటేశ్, కళాకారులను శాలువాలతో సన్మానించారు. జాతరలో భక్తులతో కలిసిపోయి మిఠాయిలు పంచి సరదాగా సందడిచేస్తూ గడిపారు. జాతరలో రావులతో సెల్ఫీలు దిగడానికి భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రములో అత్యంత మహిమాన్విత, పర్యాటక





ప్రదేశం శ్రీరంగపురం అని, బిఆర్‌యస్ ప్రభుత్వంలో కె.సి.అర్,నిరంజన్ రెడ్డి కృషివల్ల రంగనాయక సముద్రం రిజర్వాయర్ గా రూపుదిద్దుకొని ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందని అన్నారు. ప్రభుత్వం ఈ దేవాలయంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, రాష్ట్ర బి.అర్. యస్ నాయకులు కోళ్ల.వెంకటేష్, రాష్ట్ర బి.అర్. యస్ నాయకులు రాజశేఖర్, ఎం.డి. గౌస్, మాధవ్ రెడ్డి, అమరేందర్, కొత్తకోట.బాలయ్య, నాతమయ్య, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

గోనూరు.రమేష్ కు రావుల శుభాకాంక్షలు

ఇటీవల నూతన గృహప్రవేశం చేసిన వ్యాపారవేత్త గోనూర్.రమేష్ ను రావుల చంద్రశేఖర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోనూర్.యాదగిరి రావులను సన్మానించారు. రావుల వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, కోళ్ల.వెంకటేష్, ఎం.డి.గౌస్, వహీద్, ముద్దుసర్, బాలయ్య, మురళి ఉన్నారు.

రావుల ఆత్మీయ పలకరింపుతో నిర్వాహకుల పులకరింపు

శ్రీరంగపురం రంగనాయక స్వామి బ్రహెూత్సవాలలో పాల్గొన్న రావుల చంద్రశేఖరరెడ్డి చేసిన సందడి చూసి ప్రజలు రావుల చంద్రశేఖరరెడ్డితో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకొని మురిసిపోయారు. జాతరలో భక్తులకు సేవలు అందిస్తున్న ప్రతిఒక్కరినీ పలకరించి ఉత్సాహపరిచారు. ప్రతి ఉత్సవానికి వాయిద్యాలు వాయిస్తూ సేవ చేస్తున్న నాయిబ్రహ్మనులను ప్రత్యేకంగా పిలిచి మాట్లాడి వారిని సన్మానించి వారికి బహుమతులు అందజేయడం తో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జాతరలో కాలకారులను గుర్తుపెట్టుకొని వారిని సన్మానించి మీకు త్వరలో ప్రోగ్రాం పెట్టించి కళలను, కళాకారులను ప్రోత్సహిస్తామని బరోసా కల్పించి వారిని సన్మానించడంతో మీలాంటి నాయకులు అరదుగా వుంటారని రావుల చంద్రశేఖరరెడ్డి కి కృత్ఞతలు తెలిపారు. చిన్న పిల్లలకుకలిసి మిఠాయిలు పంచి సరదాగా కాసేపు గడిపారు ఇది చూసిన తల్లితండ్రులు మురిసిపోయారు. దేవుని ప్రతినిధులు పూజారులను సన్మానించి వారికి పాదనమాస్కారం చేయడంతో నిండు మనసుతో ఆశీషులు అందజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com



ఘనంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

ఉప్పునుంతల : మండలం మామిళ్ళపల్లిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలో డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ, సతీమణి అమ్రాబాద్ మండలం జడ్పీటీసీ డా.చిక్కుడు అనురాధ, సీబీఎం ట్రస్ట్ చైర్ పర్సన్ పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

క్రీ.శ. 8వ శతాబ్ది శివలింగం ఆనవాళ్లు



తెలకపల్లి : మండల పరిధిలోని పెద్దపల్లిలోని బుగ్గ వెంకటేశ్వర స్వామి గుట్టపైన రాష్ట్ర కూటుల కాలపు శివలింగం ఆనవాళ్లను ఆదివారం గుర్తించినట్లు పురావస్తు పరిశోధకుడు ప్లీచ్ ఇండియా సీఈవో డాక్టర్ ఈమని, శివనాగిరెడ్డి రెడ్డిలు తెలిపారు. పెద్దపల్లి గ్రామాన్ని సందర్శించిన ప్రముఖ కవులు వనపట్ల సుబ్బయ్య, ముచ్చర్ల దినకర్ అందించిన సమాచారం మేరకు స్థానిక వెంకటేశ్వర ఆలయ జీర్ణోద్ధరణ పనులపై పరిసరాలను పరిశీలిస్తుండగా రాతిని తొలిచి మలిచిన 5అడుగుల వ్యాసంతో పానవట్టం మధ్యలో శివలింగాన్ని ప్రతిష్ఠించటం కోసం అడుగు వ్యాసంలో ఆరు అంగుళాల లోతున గుంట చెక్కబడిందని, వాస్తు శిల్పశైలిని బట్టి ఈ శివలింగ పానవట్టం ఇప్పటికి 1200 సంవత్సరాల నాటిదని క్రీ.శ.8వ శతాబ్దిలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాష్ట్ర కూటుల కాలానికి చెందినదని ఈ శివలింగాన్ని కాపాడుకోవాలని శివనాగిరెడ్డి అన్నారు. అదే గుట్టపై 200 సంవత్సరాల నాటి శాసనముందని అందులో దేవేంద్రపురికి చెందిన మునీశ్వరుని శిష్యులైన ఉపేంద్రపురి విశ్వనాథుల ప్రస్తావన ఉందని వీరిద్దరూ ఇక్కడ సిద్ధిపొందారని ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామస్తులు సురభి సత్యపాల్ రావు, కేశవులు గౌడ్, దర్శి రాజయ్య, కందూర్ లక్ష్మణ స్వామి, బాలస్వామి గౌడ్, అర్చకులు వంశీకృష్ణ, స్థపతి భీమిరెడ్డి, వెంకట్‌రెడ్డి శిల్పి ఎల్లయ్య బ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ దుకాణాల తొలగింపు



కందనూలు : జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఎదురుగా కొందరు వేసుకున్న దుకాణాలను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. పాత కలెక్టరేట్ ముందున్న స్థలం వివాదంలో ఉన్న కొన్నిలుగా కోర్టులో ప్రభుత్వానికి ప్రవేటు వ్యక్తికి వివాదం నడుస్తుంది. అందులో కొద్ది రోజుల క్రితం డబ్బాలు వెలిశాయి. శనివారం రాత్రి తహసిల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బంది డబ్బాలను తొలగించారు. చుట్టూ ప్రహరీకంచెను ఏర్పాటు చేశారు. తహసిల్దారు మాట్లాడుతూ ఈ స్థలంపై కోర్టులో వివాదం ఉందని, అయినా కొందరు అక్రమంగా డబ్బాలను వేసుకున్నారన్నారు. కలెక్టర్ ఆదేశాలతో డబ్బాలను తొలగించి స్థలం చుట్టూ కంచ ఏర్పాటు చేసి చేసినట్లు ఆయన తెలిపారు.

మల్లును కలిసిన కాంగ్రెస్ నాయకులు




తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడంతో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని డాక్టర్ మల్లురవి నివాసానికి వెళ్లి కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తిమ్మాజిపేట కాంగ్రెస్ నాయకులు నేరేళ్లపల్లి మనోహర్, రాజగాని సహదేవ్, తదితరులు ఉన్నారు.

'హోళీలో పోలీస్ నిబంధనలు పాటించాలి'

- కెమికల్స్ కలర్ వాడకుండా నేచురల్ కలర్ వాడండి

తిమ్మాజిపేట : మండల ప్రజలు యువకులు పోలీసుల సూచనలు పాటిస్తు ప్రశాంతమైన వాతావరణంలో హోళీ పండుగను జరుపుకోవాలని ఎస్సై నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ హోళీ పండగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. అలాగే ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించకూడదని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అన్ని గ్రామాలలో ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్స్, నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేశామన్నారు. యువకులు హోళీ ఆడేటప్పుడు కెమికల్స్‌కు, రసాయన కలర్స్‌ను వాడకుండా నేచురల్ కలర్లను వాడాలన్నారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని, ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోళీ రోజు పోలీస్ సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తామన్నారు.

హోళీ సంబరాలలో చిన్నారులు



తాడూర్ : హోళీ సంబరాల్లో చిన్నారులు మండల కేంద్రంలో ఆదివారం ఇల్లు ఇల్లు తిరుగుతూ పాటలు పాడుతూ హోళీలో భాగంగా బిక్షమెత్తారు. సాయంత్రం కాముని కాలేస్తారు. రాత్రి పూట సంప్రదాయ ప్రకారంగా ఆనాటి నుంచి వస్తున్న ఆచారం ప్రకారం ఇల్లులు తిరుగుతూ కుండలు వాకిట్లో పగలగొడతారు. మరుసటి రోజు హోళీ రంగులు చల్లుకుంటారు.


ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-ఊరుకొండ

ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్ఠలతో రంజాన్ మాసం మొత్తం ఉపవాస దీక్షలు చేపట్టడం వల్ల కష్ట సుఖాలను రంజాన్ తెలియజేస్తుందని తెలంగాణ జన సమితి జడ్చర్ల అసెంబ్లీ ఇంచార్జీ అలకుంట వెంకటేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆల కుంట వెంకటేష్ నివాసంలో ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరు లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంజాన్ గొప్పతనం ముస్లిం సోదరులు వివరించారు. ముస్లిం సోదరులకు ఆలకుంట వెంకటేష్ రం జాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఆలకుంట వెంకటే ష్‌కు ముస్లిం సోదరులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆలకుంట శంకర్, డాన్ శివ, ముస్లిం సోదరులు వాహబ్, షబ్బీర్, ఎండి.ఖలీల్, రఫిక్, కాజా, సిరాజ్, మహమూద్, తదితరులు ఉన్నారు.

ఘనంగా హజ్రత్ సయ్యద్ హక్కాని షా సహబ్ ఉర్సు



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్‌లో శనివారం రాత్రి ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గంధం ఉత్సవం కన్నుల పండుగ నిర్వహిం చారు. సయ్యద్ హక్కాని షా సహబ్ దర్గాలో భక్తి శ్రద్ధల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.

నిర్వాహకుల నివాసాలలో ఖవ్వాలిలతో ఫాతిహా అనంతరం దర్గాలో గంధం సమర్పించారు. సయ్యద్ ఇమ్రాన్ చిస్తి నివాసంలో ఖవ్వలి, గంధం ఉత్సవం నిర్వహించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం భక్తులకు అన్నదానం, దీప అలంకరణ చేశారు.

లక్ష్మి స్త్రీ, పిల్లల ఆస్పత్రిలో.. ఉచిత హెల్త్ క్యాంపు



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మీ చిన్న పిల్లల ఆస్పత్రి డాక్టర్ శ్రావణి, డాక్టర్ ఉదయ్ కుమార్‌లు సమాజ సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం ఒక గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ ఆదివారం నాగర్‌కర్నూలు మండలం తుడుకుర్తి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. డాక్టర్లు ఇద్దరూ పీడియాట్రిషన్, గైనకాలజిస్టులు కావడంతో గ్రామంలో మహిళల కోసం, చిన్నారుల కోసం మాత్రమే హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉదయ్, శ్రావణిలు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చి డబ్బులు పెట్టలేక చాలా మంది పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతుండడం చూసి ప్రతివారం ఒక గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలని అనుకున్నామని తెలిపారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందేనా..?

- నీళ్ళ నారాయణరెడ్డి పేరుకు సార్థకత వచ్చేనా..!
- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పనులు పూర్తవుతాయని రైతన్నల ఎదురుచూపులు

నవతెలంగాణ-వెల్దండ

దశాబ్దాలు గడిచిన, ప్రభుత్వాల ఎన్ని మారిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చివరి ఆయకట్టుకు రైతులకు సాగునీరు నేటికీ కలగానే మిగిలింది. కల్వకుర్తి పేరిట ఆనాటి ప్రభుత్వాలు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభించి ఏండ్లు గడుస్తున్న కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు నేటికీ సాగునీరు అందడంలేదు. కేఎల్ఐ ప్రాజెక్ట్ ద్వారా కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి వరకు కాలువల నిర్మాణ పనులు పూర్తి కావడంతో సాగనీరు అక్కడి రైతులకు అందుతుంది. జంగారెడ్డిపల్లి గ్రామం నుండి డీ-82 పేరిట మాడ్గుల మండలం నాగిళ్ల వరకు కాల్వల నిర్మాణం పూర్తయింది. పెండింగ్ పనుల కారణంగా చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందని ద్రాక్షగా మిగిలింది.

వెల్దండ మండలంలో అసంపూర్తి కాల్వ నిర్మాణంతోనే..

మండల పరిధిలోని చెరుకూరు గ్రామ శివారులో కేఎల్ఐ కాల్వ పనులు దాదాపు పూర్తయ్యాయి. సర్వే నెంబర్ :514, 515లలో టేకు మొక్కలున్న 300 మీటర్ల పొడవు కాల్వ నిర్మాణం పూర్తి కాలేదు. ఆ వ్యవసాయ భూమి రైతు నా పొలంలో టేకు చెట్లకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో పనులు ఆగిపోయాయి. దీంతో కేఎల్ఐ కాల్వల నిర్మాణం 99శాతం పూర్తి అయిన 300 మీటర్ల కాల్వ నిర్మాణ పనులు పెండింగ్‌లో ఉండడంతో చివరి ఆయకట్టుకు నీళ్లు అందడం లేదు. గతంలో రైతులు పలుమార్లు ప్రజా ప్రతినిధు





లకు, అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన సమస్య పరిష్కారం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వ నిర్మాణ పనులు చెరుకూరు వద్ద అసంపూర్తిగా నిలిచిపోవడంతో గత మూడేళ్లుగా వర్షాకాలంలో కాల్వల ద్వారా నీరు రావడంతో చెరుకూరు వద్ద అసంపూర్తి పనుల కారణంగా ముందరికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో మండల కేంద్ర పరిధిలో పలుమార్లు కాల్వల తెగిపోవడం పరిపాటిగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం కాల్వలకు పడిన గండ్లను పుడ్చుతూ కాలం వెళ్లదిస్తున్నారే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని రైతుల మండల వాసులు ఆరోపిస్తున్నారు.

నీళ్ళ నారాయణరెడ్డి పేరుకు సార్థకత వచ్చేనా..

ప్రస్తుత కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గత ప్రభుత్వ హయాంలో 2016లో ఎమ్మెల్సీగా ఉండి కేఎల్ఐ కాల్వ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గానికి సాగునీరు తీసుకువచ్చిన ఘనతను సాధించారు. ఆవంచ అక్విడెంట్ పెండింగ్ పనుల కారణంగా సాగునీరు రావడంలేదని గ్రహించి సొంత ఖర్చులతో నిర్మాణ పనులను పూర్తి చేసి కల్వకుర్తి నియోజకవర్గం జంగారెడ్డిపల్లి గ్రామం వరకు సాగునీరు అందించేందుకు తీవ్రంగా కృషిచేసి నీళ్ల నారాయణరెడ్డిగా పేరు పొందారు. మరోసారి 2022 ఎమ్మెల్సీగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి కేఎల్ఐ ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ఎంత కృషిచేసిన నియోజకవర్గంలో ఎమ్మెల్యేలదేపై చేయి కావడంతో ఎమ్మెల్సీగా సాగునీరు అందించడంలో వెనుతిరగక తప్పలేదు. ఎమ్మెల్సీగా ఉండి బీఆర్ఎస్ పార్టీనీ వీడి కేవలం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించడమే ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2023 ఎన్నికల్లో బరిలో నుంచి కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మొట్టమొదటి అసెంబ్లీలోని కేఎల్ఐ కాల్వ అసంపూర్తి పెండింగ్ పనుల గురించి మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఎలాగైనా కల్వకుర్తి నియోజకవర్గ చివరి ఆయకట్టుకు నీరందించి నీళ్ల నారాయణరెడ్డి అనే పేరుకు సార్థకత తెచ్చుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు సమాచారం.

రేవంత్ రెడ్డితోనైనా సమస్య పరిష్కారం అయ్యేనా..

కల్వకుర్తి నియోజకవర్గానికి సుపరిచితుడైన ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం ఎక్కడంతో కల్వకుర్తి నియోజకవర్గ రైతులు పెట్టుకున్న ఆశలు చిగురిస్తున్నాయి. మన ప్రాంతవాసి తప్పకుండా మనప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాడని మండల రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

6 బోర్లు వేసిన వరి పంటను కాపాడలేకపోయా..



నేను యాసంగిలో నాకున్న బోరు బావుల నీటి ఆధారంగా నా సొంత పొలం 5ఎకరాలు, కౌలుకు తీసుకున్న 5ఎకరాలలో వరి పంటను దాదాపు రూ.3 లక్ష ఖర్చుతో సాగు చేశాను. వేసవి సమీపించడంతో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరుబావులలో నీరు తగ్గిపోయింది. దీంతో నేను సాగు చేసిన 10ఎకరాల వరి పంటను కాపాడుకునేందుకు వ్యవసాయ పొలంలో 6 బోర్లు వేశాను. దాదాపు 1500 ఫీట్లు వేసిన ఏ బోరుబావిలో చుక్క నీరు రాలేదు. దీంతో చేసేది ఏమీ లేక దాదాపు 5ఎకరాల వరి పంట ను నీరు లేని కారణంగా విడిచిపెట్టడంతో వరి పంట పూర్తిగా ఎండిపోతుంది. దాదాపు రూ.2 50 లక్షల ఖర్చు చేసి సాగు చేసిన పంటలు కండ్ల ముందే ఎండి పోతున్న ఏమి చేయలేని ఉత్సాహస్థితిలో ఉన్నాం. భూగర్భ జలాలు పెరిగిన బోరుబావులలో నీరు సమృద్ధిగా ఉండేది. పాలకులు ఇప్పటికైనా రైతుల బాధలను అర్థం చేసుకొని పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులకు సాగునీరందించాలి.

- గుండ్లపల్లి రాజవర్ధన్ రెడ్డి, రైతు, అంకమోనికుంట గ్రామం

కొల్లాపూర్ అభివృద్ధే లక్ష్యం : మంత్రి







నవతెలంగాణ-పెంట్లవెల్లి

మంచాలకట్ట గ్రామంలో ఆదివారం ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రధానంగా వ్యవసాయం, సాగునీరు మీద దృష్టి సారించారు. సాగునీరు అందించే ఎత్తిపోతలను వినియోగంలోకి తెస్తానని దానికి ఉండే రిసీవింగ్ పైపులైన్ 500మీటర్లు కృష్ణనది మధ్యలోకి తీసుకెళ్తానని సంవత్సరంలో రెండు పంటలు రైతులు సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఎత్తిపోతల ద్వారా సుమారుగా 600 ఎకరాలు సాగవుతుందన్నారు. ఎత్తిపోతల యొక్క వాటర్ రిసీవ్ పైపులైన్ విస్తరించడం వల్ల పంట పొలాలని సస్యశ్యామలంగా మారి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ సంవత్సరం కృష్ణానది పూర్తిస్థాయిలో నీటిమట్టం లేకపోవడంతో రైతులకు పంటలు పండక కరువులో ఉన్నారని, ఈ వాటర్ రిసీవింగ్ పైపులైన్ కృష్ణ నది మధ్యలోకి ఉండటం వలన ఏ కాలంలోనైనా నీరు సమృద్ధిగా అందుతుందని, ఈ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పరిధిలో మునిగిపోయినటువంటి సాగు భూములను భూమి లేనటువంటి పేద రైతులకు ఒక కుటుంబానికి 3ఎకరాల చొప్పున ఇస్తామని దీనివలన ప్రతి ఒక్క రైతు తమ సొంత భూమిని సాగు చేసుకుంటారని రైతులు ఎవరికి శిస్తు కట్టనవసరం లేదన్నారు. ఊరిలో ఎండాకాలంలో పశువులకు, జంతు జీవరాశులకు తాగడానికి నీరు లేక అలమటిస్తున్నాయని రైతులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన నిర్మానుషంగా పడుకున్న చెరువును పునరుద్ధరణ చేసి పూడికలు తీసి సంవత్సరంలో 12 నెలలు చెరువులో నీరు ఉండేలా చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా ఎలాంటి పనులు చేయలేదని ఆ కార్యక్రమాలు కాగితాలకు పరిమితమయ్యాయన్నారు. మన ప్రభుత్వంలో రైతుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. అక్రమంగా రైతుల భూములను స్వాధీనం చేసుకున్న వారిపై కేసుల నమోదు చేస్తామని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాయకులనే వారు ప్రజా శ్రేయస్సు కోరుకోవాలన్నారు. రైతులకు, గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని తక్షణమే పరిష్కరిస్తామని ప్రజల కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ కబ్జాలకు గురైన రైతుల పట్టాలను పరిశీలించారు. తమకు న్యాయం చేస్తామని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మంచాలకట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు రాఘవేంద్ర, కొట్టం కురుమయ్య, డబ్బా గోవిందు, బాలు, డబ్బ రాముడు, జాగతి నిరంజన్, పెద్ద రమేష్, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు మధుగం నరసింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ గోదాంలో చోరీ

- వ్యాపారస్తుడు అరెస్ట్
- రూ.16 లక్షల నగదు స్వాధీనం
- అనుమతులు లేకుండా బియ్యం రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ



నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గోదాంలో చోరికి గురైన సీఎంఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వ్యాపారిని అరెస్టు చేసినట్లు ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నాగర్‌కర్నూల్ మండలం గుడిపల్లికి చెందిన రైస్‌మిల్లు వ్యాపారి రవికుమార్ కోడేరు మండల కేంద్రంలోని మార్కెటింగ్ శాఖ గోదాంలో 2021, 2022లో 555, 7285, 580 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం భద్రపర్చాడు. ఈ ధాన్యం విడతల వారీగా చోరికి గురైనట్లు గుర్తించి ఫిబ్రవరి 2న పౌరసరఫరాల శాఖ అధికారి ధనావత్బాలు, రైస్ మిల్లు వ్యాపారి రవికుమార్ కలిసి కోడేరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉండగానే ఫిబ్రవరి 23న వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ఠాణాలో నమోదైన ఓ వడ్ల దొంగతనం కేసులో పెద్దకొత్తపల్లి మండల కేంద్రానికి రాంబాబు, పవన్‌కళ్యాణ్, ఇదే మండలంలోని పెద్దకార్పములకు చెందిన అభిషేక్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణానికి చెందిన ఎండి.ఫిరోజ్‌ను పోలీసులు విచారిస్తుండగా కోడేర్‌లోని మార్కెటింగ్ శాఖ గోదాం తాళాలు పగలగొట్టి భద్రపర్చిన ధాన్యాన్ని విడతల వారీగా చోరికి పాల్పడినట్లు అంగీకరించారు. వనపర్తి జిల్లా న్యాయస్థానం అనుమతితో వారిని ఈనెల 20న కోడేర్ పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారించగా ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ.వెయ్యి చొప్పున పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్‌కు చెందిన సునీల్ అనే రైస్‌మిల్లు వ్యాపారికి విక్రయించినట్లు చెప్పారు. నిందితునిపై కేసు నమోదు చేసి శనివారం ఉదయం అరెస్టు చేశామని, అతడి నుంచి రూ.16లక్షల నగదు ఒక ఆటో, 150సంచుల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితుని రిమాండ్‌కు తరలించి కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకొని కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో కొల్లాపూర్ సీఐ మహేశ్, కోడేర్ ఎస్సై కురుమూర్తి పాల్గొన్నారు.



అనుమతి పత్రాలు లేకుండా రవాణా నిర్వహిస్తే చర్యలు..



అగ్రికల్చర్ గోదాంల దగ్గర దొంగతనాలు జరుగుతున్నట్లు ఫిర్యాదుల ద్వారా సేకరించిన వివరాల ప్రకారం అనుమతి పత్రాలు లేకుండా వాహనాల ద్వారా ఎలాంటి రవాణా నిర్వహించిన పోలీస్ శాఖ వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి రవాణాపై సమాచారం అందించిన వారి పేరు గోప్యంగా ఉంచుతాం.

- గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ

కల్వకుర్తిలో 'బీఆర్ఎస్' ఖాళీ..?

- అయోమయంలో పార్టీ ముఖ్య నాయకులు

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది. 3 నెలల ముందు వరకు అధికార దర్పణంతో ఉట్టిపడిన ఆ పార్టీ అధికారం కోల్పోయిన 100 రోజులు దాటిన వెంటనే పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. నియోజవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు ఒకరి వెంట ఒకరు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఆ పార్టీ ముఖ్య నాయకులు అయోమయంలో పడ్డారు. పార్టీ క్యాడర్ మొత్తం కాంగ్రెస్‌లో చేరితే మా పరిస్థితి ఏమిటనే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పార్టీ మారుతారని ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలో ఆయన బీఆర్ఎస్‌లో ఉంటారా లేదంటే మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉంది. గత స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని మండలంలో గులాబీ జెండా ఎగిరింది. ప్రస్తుతం కల్వకుర్తి మినహా మరే మండలం బీఆర్ఎస్‌లో లేదు. దీంతో స్థానిక నాయకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఈనెల 28 న జరగనున్నాయి. ఎన్నికలలో సత్తా చాటేందుకు కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగుతున్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను కాపాడుకునే ప్రయత్నంలో ప్రతిపక్ష పార్టీ నిమగ్నమైంది. ఇందులో భాగంగానే కల్వకుర్తి మండలానికి చెందిన పలువురు ఎంపీటీసీలను క్యాంపుకు తరలించారు. రెండు రోజుల క్రితం వెల్దండ మండల ఎంపీపీ విజయ జైపాల్ నాయక్ కల్వకుర్తి



ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆమెతోపాటు మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు సైతం కాంగ్రెస్‌లో చేరారు. రాజకీయాలలో బండ్లు ఓడలు ఓడలు బండ్లు అవుతాయని సామెత ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చు.ముందు ముందు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన ముఖ్య నాయకులలో నెలకొన్నట్లు ప్రచారం సాగుతుంది.

టెట్ అప్లికేషన్ ఫీజు తగ్గించండి

- నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు

కందనూలు : నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టెట్ అప్లికేషన్ ఫీజు తగ్గించాలని జిల్లా కేంద్ర గ్రంథాలయం ముందు నిరుద్యోగులు ఫ్లకార్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ పరీక్ష అప్లికేషన్ ఫీజు వంద రూపాయలు, గ్రూప్-1, గ్రూప్-2 అప్లికేషన్ ఫీజు రెండు వందల రూపాయలు కానీ టెట్ అప్లికేషన్ ఫీజు ఒక్క పేపర్‌కి వెయ్యి రూపాయలు, రెండు పేపర్లు రాస్తే రెండు వేల రూపాయలు ఆన్‌లైన్ చార్జెస్‌తో కలిపితే మొత్తం 2500 రూపాయలు, ఇది నిరుద్యోగులకు తీవ్రమైన ఆర్థిక భారం అవుతుందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా



ఇలాగే అప్లికేషన్ ఫీజులు పెంచి నిరుద్యోగులను నిండా ముంచుతే ఆ ప్రభుత్వానికి నిరుద్యోగులు అందరం గట్టిగా బుద్ధి చెప్పామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కూడా నిరుద్యోగులపై ఆర్థిక భారం మోపేలా ఫీజులు పెంచుతున్నారని దుయ్యబట్టారు. వెంటనే టెట్ ఫీజును 200కు తగ్గించాలని, లేనిపక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో నిరుద్యోగుల సత్తా చాటుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్, ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీకాంత్, కోశాధికారి వడ్డేమాన్ శ్రీకాంత్, ప్రతాప్ రెడ్డి, మహాలక్ష్మి, పావని, శిరీష, మాధవి, పావని, మంజుల, కవిత, సురేష్, కురుమయ్య, శివకాశి, శ్రీహరి, శ్రీకాంత్, కర్ణాకర్, మల్లేష్, శివ, పాల్గొన్నారు.



IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE NAGAR KURNOOL DISTRICT AT: KALWAKURTHY
O.S. No. 314 OF 2022

BETWEEN:
Bochu Ameer ... Plaintiff
AND
Godugu Alivelu and 5 Others ... Defendants

To, 1). GoduguAlivelu W/o. Venkataiah, Aged about 36 years, Occ: Agriculture,
2). Yampala Upender Reddy, S/o. Bal Reddy, Aged about 55years, Occ: Agriculture,
3). Manchi Reddy Shivashrith Reddy S/o. M. Rajendar Reddy Aged about 35 years, Occ: Agriculture,
4). DokkaVenkatamma W/o Balamaisaiah Aged about 50 years, Occ: Agriculture, 5). GanjiVenkataiah S/o Ganji. ChinnaJangaiah Aged about 55 years, Occ: Agriculture, All are R/o Marchala Village Kalwakurthi Mandal Nagarkurnool District– 509320.

Take notice that the above-named plaintiff have filed a suit for Injunction in respect of the below mentioned schedule property. The said suit has been posted to 02.04.2024 before the above-mentioned court for your appearance. Therefore, can appear before the above mentioned court on the above said date at 10: 30 either in person or through pleader. Otherwise, the matter will be decided Ex. Parte. SCHEDULE OF PROPERTY All that part and parcel of an agriculture land in Sy. No.396/RU for an extent of Ac. 1.2200 guntas for an extent of total an extent of Ac.1.2200 guntas in Marchala Village, Kalwakurthy Mandal, Nagarkurnool District
NORTH :Land of Plaintiff and others. **SOUTH** :YampalaUpendar Reddy and others Land
EAST :GanjiVenkataiah And Others Land. **WEST** :Akshya Vyas and others land

(BY ORDER OF THE COURT)

Sd/-
M/s. M. GIRI, RAJASHEKHAR REDDY.J
Advocates
3-6-203/1,Street No.15, Bluefox Lane, Opp. Maqdoom Bhavan, Himayathnagar, Hyd-500029.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట-గద్వాల
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com

శాంతియుతంగా హోలీ పండగను జరుపుకోవాలి : ఎస్పీ

నారాయణపేటటౌన్ : శాంతియుత వాతావరణంలో .. హోలీ పండుగను జరుపుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. ఆదివారం ముందస్తుగా జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రధాన చౌరస్తాలో పోలీస్ బందోబస్తు, పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరంతరం పోలీసు పెట్రోలింగ్ , డ్రంకన్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజలు రసాయన రంగులు వాడకుండా సహజమైన రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. చెరువుల్లో , లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో అతివేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని మైనర్ డ్రైవింగ్ చేసే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శిని పరామర్శించిన నారాయణపేట జిల్లా నాయకులు



నారాయణపేటటౌన్ : సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి జబ్బర్‌ను సీపీఐ(ఎం) నారాయణపేట జిల్లా నాయకులు ఆదివానం పరామర్శించారు. అనారోగ్యానికి గురై హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్య దర్శి జబ్బర్‌ను నారాయణపేట జిల్లా కార్య దర్శి జీ. వెంకట్రామ రెడ్డి, జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, బాల్‌రామ్ పరామ ర్శించారు . జబ్బార్ తొందరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

సమసమాజ స్థాపనే.. భగత్‌సింగ్ ఆశయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



ఉట్కూర్ : సమ సమాజ స్థాపనే షహీద్ భగత్ సింగ్ ఆశయం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అన్నారు . మండలంలోని నిడుగుర్తి గ్రామంలో ఉపాధ్యాయులు నర్సింలు అధ్యక్షతన భగత్ సింగ్ 93 వ వర్ధంతిని ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ చిరుప్రాయంలోనే భగత్ సింగ్ దేశం కోసం చేసిన త్యాగం అమోఘం అని అన్నారు. 23 సంవత్సరాల వయసులో భగత్ సింగ్ బ్రిటిష్ నిరంకుశ ప్రభుత్వంచే ఉరి తీయబడ్డారన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి బీ. బాల్‌రాం మాట్లాడుతూ దేశం తెల్లవారి నుంచి విముక్తి చెందడమే కాకుండా ఈ దేశంలో సోషలిజం రావాలని, సమ సమాజం రావాలని కుల,మత బేధాలు లేని సమాజం కావాలని చిరు ప్రాయంలోనే భగత్ సింగ్ సమగ్ర అవగాహనతో ఉద్యమించాడని, తాను ప్రాణ త్యాగం చేసి ఎందరికో ఆదర్శవంతు డయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప, రైతు సంఘం మండల నాయకులు శంకర్, అంబేద్కర్ సంఘం నాయకులు అశోక్,యువజన సంఘం నాయకులు పాండు, అర్జున్, విద్యార్థి నాయకులు పీ. ఆంజనేయులు , యువకులు,పెద్దలు పాల్గొన్నారు.



మక్తల్ : నారాయణపేట జిల్లా మక్తల్ మండలం దాసర్‌దొడ్డి గ్రామంలో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు , సుఖ్ దేవ్‌ల తొంబై మూడువ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసర్‌దొడ్డి గ్రామ కూడలిలో షహీద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... భగత్‌సింగ్ కలలు కన్న ఆశయాలే యువతకు పునాది కావాలని ఆకాంక్షించారు . కుల మత జాతి భేదాలు లేని , భిన్న త్వంలో ఏకత్వంగా జీవించే భారతదేశం కావాలని భగత్‌సింగ్ ఆకాంక్షించారని అన్నారు. బ్రిటిష్ ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత జాతి విముక్తికై వీరోచిత పోరాటం చేసి 23 సంవత్సరాల అతిచిన్న వయసులోనే ఉరికంబమెక్కి అమరులైన భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ్ దేవ్ లు నేటి యువతకూ భారత దేశ ప్రజలకు ఆదర్శప్రాయులని , వారి ఆశయాల సాధన కొరకు సర్వ మత సౌభ్రాతృత్వంతో కలిసిమెలిసి జీవిస్తూ భారతదేశ ప్రతిష్ఠను ప్రపంచంలో ఉన్నతంగా ప్రతిష్ఠించాలని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయ కులు కొండన్న , భగవంతు , లక్ష్మణ్ , గోవింద రాజు , పరశురాం , గోపాల్ , అశోక్ , ఆంజనేయులు, బాలకృష్ణయ్య, లక్ష్మయ్యలతో పాటు పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో .. హరీస్ (హలీం) ప్రత్యేకం

- వెలిసిన హరీస్ సెంటర్లు - రూ.50లకు ప్లేట్ హరీస్



ఉట్కూర్ : రమజాన్ మాసం వస్తే చాలు హలీం హరీశ్ ఘుమఘు మలాడుతోంది. ఈ మాసంలో ప్రత్యేకంగా హరీస్ (హలీం) సెంటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తారు. రంజాన్ మాసం మొత్తం హరీస్‌ను చాలా ఇష్టంగా తింటారు. చాలా రుచి కరంగా ఉంటుంది. మండల కేం ద్రంలో రంజాన్ మాసం సందర్భంగా మూడు హరీస్ సెంటర్లు వెలిశాయి. సాయంత్రం అయితే చాలు హరిస్ సెంటర్లు హరిస్‌ను తినడానికి ప్రజలతో కిటకిటలాడుతాయి.. ఎవరూ చూసిన హరీస్ ఎక్కువగా ఇష్టపడతారు.. ఉట్కూర్‌లో మక్తల్ నారాయణపేట ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన ఎస్.కె అంగార హరి సెంటర్‌లో కేవలం రూ.50లకు ప్లేట్ హరీస్ విక్రయిస్తున్నారు. రంజాన్ మాసంలో హరీస్ ప్రత్యేకత.

హరీస్ తయారీకి కావలసినవి..

చికెన్, రవ్వ, పెసరపప్పు,, గోధుమలు, మినప పప్పు, గరం మసాలాలు, నూనె , ఒరిజినల్ నెయ్యి , కాజు కావలసి ఉంటుందని హరీస్ సెంటర్ నిర్వాహకులు జలాల్ తెలిపారు. దాదాపు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు (హలీం) హరీస్ తయారు చేయడానికి సమయం అవుతుందని పేర్కొన్నారు.

ఓబీసీ సామాజిక సమ్మేళనం..

మాగనూర్ : నారాయణపేట జిల్లా మాగనూరు మండలం వడ్వట్ గ్రామానికి చెందిన శంకరోళ్ల రవికుమార్ రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ శంకరోల్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఓబీసీ సామాజిక సమ్మేళనాన్ని ఆదివారం మక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నె ఈశ్వరప్ప తదితరులు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి మోడీని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందని చెప్పారు. ఇందులో భాగంగా దేశంలో ప్రధానమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు ప్రజలందరికీ శంకరోల్ల రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీరామ్, కార్యదర్శి మల్లేష్, మక్తల్ నియోజకవర్గంలోని నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా హోలీని జరుపుకోవాలి : ఎస్ఐ



నర్వ : మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు హోలీ పండుగను శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్ఐ కురుమయ్య సూచి ంచారు. పోలీసుల సూచనలను పాటిస్తూ, ఇత రులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించ కుండా హోలీని సోదరాభావంతో జరుపుకో వాలన్నారు. యువకులు హోలీ ఆడేటప్పుడు కెమికల్స్, రసాయన రంగులను వాడరా దన్నారు. గ్రామాల్లో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ప్రధాన చౌరస్తాలలో పోలీస్ పికెట్స్, నిరంతరం పెట్రోలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. యువకులు హోలీ ఆడేటప్పుడు అత్యుత్సాహం ప్రదర్శించ రాదని, ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేయ కూడదని, తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. మైనర్లు డ్రైవింగ్ చేసే వారిని పట్టుకొని వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హోలీ రోజు పోలీస్ సిబ్బంది తో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి ఎవరూ కూడా వాహనాలు నడప రాదని పేర్కొన్నారు.

స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలి..

రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలు ధైర్యంగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు భద్రతా,భరోసా కల్పించేందుకు కేంద్ర సాయిధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ సీహెచ్ కుర్మయ్య పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు .. ఆదివారం నర్వ మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన పాతర్ చేడు, రాయికోడు గ్రామాలలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఐటీబీపీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, నర్వ పోలీసులు పాల్గొన్నారు.

అన్నదానం..

క్రిష్టా : మండలం ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు శ్రీశైల కైలాస ద్వారంలో ఉచిత అన్నదానం, వైద్య సేవల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు శ్రీశైల మల్లికార్జున సేవ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఆదివారం మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని కలిసి శ్రీశైలంలో చేసే భక్తి సేవకు హాజరై సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10 తేదీ వరకు అనగా 10 రోజులు పాటు ఉచితంగా అన్న ప్రసాదం ,వైద్య సేవ అందిస్తున్నామని, ఇట్టి సౌకర్యాన్ని కల్పించేందుకు అధికారులు సహకరించాలని కోరినట్లు తెలిపారు. శ్రీశైల మల్లికార్జున కృష్ణ మండల సేవా ట్రస్ట్, నాగేంద్ర కుస్నీ, హిందుపూర్ నరసరేడ్డి, సోమ సంతోష్, కృష్ణ మూర్తి, తదితరులు ఉన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని.. వ్యక్తి మృతి



క్రిష్టా : రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని.. వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. కర్ణాటక రాష్ట్రం జెర్కల్ గ్రామానికి చెందిన తిమ్మప్ప 44 తన మామ ఇంటి నిర్మాణ పనుల కోసం భార్య గ్రామమైన గుడెబల్లూరులోని ఉంటున్నారు. శనివారం రాత్రి సరుకులు తీసుకోని రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్ఐ షేక్‌మహమ్మద్ నవీద్ తెలిపారు. జాతీయ రహదారికి సూచిక బోర్డులు, బ్రేకర్లు లేకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు గతంలో కృష్ణ మండల ఎస్ ఐగా విధులు నిర్వహించిన విజయ్ భాస్కర్ కు సీసీ కెమెరాలకు గ్రామం నుంచి డబ్బులను ఇచ్చిన సీసీ కెమెరా ఏర్పాటు చేయలేదని, దీంతో ఇంకా ఎన్నో ప్రమాదాలు వెలుగులోకి రావడంలేదని, ప్రమాదం చేసిన వారిని గుర్తించడం కష్టంగా మారిందని ఈ సందర్భంగా గ్రామస్తులు పేర్కొన్నారు.



పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫీజును వెంటనే తగ్గించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పేరు నరసింహ డిమాండ్ చేశారు. పెంచిన టెట్ ఫీజును తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం స్థానిక జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఫీజులు లేకుండా పోటీ పరీక్షలు నిర్వహి స్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పే ర్కొని ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో ఫీజులు పెం చితే నిరుద్యోగులు ఎక్కడి నుంచి తెచ్చి కడతారని ప్రశ్నించారు. గతంలో టెట్ ఎన్ని పేపర్లు రాసిన రూ.300 ఫీజు మాత్రమే ఉండేదని, ఇప్పుడు ఏకంగా ఒక్కొక్క పేపర్‌కు రూ.1000ల చొప్పున రెం డు పేపర్లకు రూ. 2000లకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ వైఫల్యంతో అనేకమంది విద్యార్థులు, నిరుద్యోగులు తమ విలువైన సమ యాన్ని గ్రంథాలయాలకే వెచ్చించి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని అన్నారు. కొన్ని సంవత్సరాలుగా నిరుద్యోగులు తమకు ఉన్న కొద్ది పాటి ఇల్లు, పొలాలు, స్థలాలు ఆస్తులు తాకట్టుపెట్టి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యారని, ప్రభుత్వం సకాలంలో పోటీ పరీక్షలు నిర్వహించకపోవడంతో తమ విలు వైన జీవితాన్ని, ఆదాయాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం గతంలో ఉన్న ఫీజులు తగ్గించాల్సింది పోయి ఏకంగా భారీ మొత్తంలో పెంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు ఉపాధి లేక గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వలసలు వెళుతున్నారని.. కరువుతో పేదలు అల్లాడుతున్నారని, ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ప్రభుత్వమే ఫీజులు భరిం చాల్సింది పోయి నిరుద్యోగ అభ్యర్థులను దోచుకోవడం సరైంది కాదన్నారు. జిల్లా కేంద్రంలో గ్రంథాలయ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి కనీస మౌలిక వసతులతో నిరుద్యోగులకు అందించాలన్నారు. గ్రంథాలయంలో కనీస మౌలిక సదుపా యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపా ధ్యాయ అర్హత పరీక్షను కూడా నిర్ణయించిన సమయానికే నిర్వహించాలని, గత ప్రభుత్వంలో లాగా వాయిదాలు వేసే ధోరణిని కొనసాగించవద్దని కోరారు. పెంచిన ఫీజును తగ్గించకపోతే నిరుద్యో గులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమ వుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సీఐ టీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మద్దతు తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వానికి వేరే ఆదాయం లేనట్లు నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు.అసలే నిరుద్యోగ సమస్యతో రాష్ట్రం అల్లాడిపోతుంటే ప్రభుత్వం నిరుద్యోగ భృతిని ఇచ్చేదిపోయి నిరుద్యోగుల నుంచి ఆదాయాన్ని సమకూర్చుకునే దౌర్భాగ్య పరిస్థితి ఏమిటి అని అన్నారు. నిరుద్యోగుల పక్షపాతిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజును తగ్గించాల్సింది పోయి పెంచడం సరైనది కాదని , టెట్‌తో పాటు అన్నిరకాల పోటీ పరీక్షల ఫీజులను కూడా ప్రభుత్వమే భరించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యపై స్పందించి టెట్ ఫీజులు తగ్గించాలని , అంతవరకూ నిరుద్యోగులు చేసే కార్యక్రమాలకు కార్మిక సంఘం కూడా తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, చందు, నరేష్, నరసింహులు, రంగస్వామి, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ఉట్కూర్ : మండలంలోని పెద్దజట్రం గ్రామంలో భారతీయ కిసాన్ సంగ్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మండల కార్యదర్శి మహిపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా నిరటి అంజప్ప , కార్యదర్శిగా మాల లక్ష్మణ్ , ఉపాధ్యక్షులుగా కొండప్ప , నాగప్ప , సహాయ కార్యదర్శిగా బాలరాజు , నీరటి ఆశప్ప , ఉషనప్ప , కమిటీ సభ్యులుగా దానీయలు , పోలప్ప ,సోమప్ప , లింగంపల్లి జయరాం , జిన్నారం హనుమంతు , రాజు , అంజప్ప, రాములు, బాలులను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భూగర్భ జలాలు ఇంకిపోవడంపై రైతు రుణ మాఫీ, రైతుబంధు విషయంతో పాటు గ్రామంలో నెలకొన్న రైతుల సమస్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు , సుదర్శన్ , బాలప్ప , ప్రభు, ఆకుల వెంకటప్పతో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల ముందు ప్రతిపక్షాలపై కేంద్రం వేట : సీపీఐ(ఎం)



అలంపూర్ : పార్లమెంట్ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రతి పక్ష పార్టీలను దెబ్బ తీయడానికి ఈడీ, సీబీఐలను ఉపయోగిస్తోందనీ సీపీఐ(ఎం) నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యుడు జీ.రాజు, మండల కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా దేశంలోని ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రతి పక్ష నేతలను స్కాముల పేరుతో అరెస్ట్‌లు చేస్తోందని, సాక్షాత్తు అధికారంలో వున్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను లిక్కర్ స్కాం చేశాడని అరెస్టు చేయడం దేశ చరిత్రలో మొదటి సారని, సరైన ఆధారాలు లేకుండా అరెస్టు చేయడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ జాతీయ స్థాయిలో ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావడం బీజేపీ జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. ఎన్నికల వేళ అధికార పార్టీకి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో వందల వేల కోట్లు రూపాయలు లబ్ది పొందడమే కాకుండా ప్రతి పక్ష పార్టీల ఎలక్ట్రో రల్ బాండ్లను సీజ్ చేసి ఆ పార్టీలను ఆర్థికంగా దెబ్బకొట్టడం కేంద్ర ప్రభుత్వం చేసే కుట్రలో భాగమన్నారు. దేశ వ్యాప్తంగా మతం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లను దండుకుని అధికారంలోకి రావడానికి ముందుగానే ఎన్డిఏ కు 4 వందల స్థానాలు వస్తాయని ప్రచార ఆర్భాటాలు చేస్తోందని అన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యంను మారుస్తామన్న అధికార బీజేపీ మంత్రుల మాటలు నిజమవుతాయాన్నారు. అలంపూర్ మున్సిపాలిటీలో ప్రజలు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, వరదల తర్వాత వరద ప్లాట్ల పంపిణీ చేయలేదని, ప్లాట్ల లే అవుట్ వేసిన ప్లాట్లు ఇవ్వలేదని, అలంపూర్ పట్టణంలో సీసీ రోడ్లు వేయడానికి కోట్లు ఖర్చు చేసిన పూర్తి స్థాయిలో సీసీ బెడ్లు వేయలేదని, పట్టణ సమస్యల పై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కలర్‌ఫుల్ వేడుకకు.. సర్వం సిద్ధం

- నేడు హోలీ - సహజ రంగులే ఆరోగ్యానికి మేలు



నర్వ : హోలీ రంగుల కేళి..మనస్సు నిండా ఆనందాన్ని నింపే సంబురం.. చిన్నా, పెద్ద, పేదా, ధనిక అని తేడా లేకుండా స్నేహభావంతో రంగులు చల్లుకునే కలర్‌ఫుల్ వేడుక హోలీ . మనుషులంతా ఒక్కటే అనడానికి సందేశమిచ్చే పండుగ హోలీ. రంగులను ప్రేమగా ఒకరి కొకరు ముఖాలకు పులు ముకుంటూ వీధుల్లో చేసే సందడి అంతా .. ఇంతా కాదు. అయితే ఈసారి కొందరూ ఆదివారం, మరి కొందరు సోమవారం హోలీ జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రసాయన రంగులు వద్దని, సహజ రంగులే ఆరోగ్యానికి మేలని వైద్యులు సూచి స్తున్నారు. హోలీ సంబురాలను జరుపుకు నేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు సిద్ధమ య్యారు. హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని కాముడి దహనం, రంగులు చల్లుకునేందుకు ఏర్పా ట్లు చేసుకున్నారు. హోలీ.. చమ్మకేళి అంటూ పా టలు పాడుకుంటూ చిన్నా.. పెద్దా అని తేడా లే కుండా వేడుకల్లో పాల్గొన నున్నారు. సోమవారం హోలీ వేడుకలు జరుపుకోనున్నారు. ఆదివారం కా ముడి దహనం చేశారు. తెలంగాణలో ప్రభుత్వ సె లవు సోమవారం కావడంతో హోలీ సంబురాలు జరగనున్నాయి. యువత రం గులను కొనుగోలు చేసే పనిలోపడ్డారు. కాలనీల్లో ఒకచోట అందరూ చేరి రంగులు పూసుకు నేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఒకరోజు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపేందుకు సిద్ధమయ్యారు.

హోలీ పురాణం..

హోలీ పుట్టుకను తెలిపే పురాణ గాథలు ఎన్నో ప్రచారంలో ఉన్నాయి. హోలీక అనే రాక్షసి తాను నివసించే పరిసర ప్రాంతాల్లో ఉండే పిల్లలను ఎత్తుకువెళ్లి తినేస్తుం టుంది. దీంతో ఆ ప్రాంతవాసులు హోలీకను కాల్చి చంపు తారు. నాటి నుంచి హోలీక పేరు మీద హోలీని జరుపు కోవడం ఆనవాయితీ.

కామదహనం..

హోలీ ముందురోజు అర్ధరాత్రి 'కామదహనం' అనాదిగా వస్తున్న ఆచారం. శరీరంలో రోగాలన్నీ మటుమాయమై అందరికీ ఆయురారోగ్యాలు చేకూ రాలని ఆశిస్తూ ఇంట్లోని పాత వస్తువులు, కలపను, పేడతో చేసిన పిడకలను కూడళ్ల వద్దకు చేర్చి కామదహనం చేస్తారు. బూడిదను దిష్టి తగల కుండా బొట్టుగా పెట్టు కుంటారు.

మోదుగు పూలరంగు..

ప్రాచీనకాలంలో రంగుల కోసం మోదుగుపూలు వాడేవారు. ఇవి చర్మానికి ఎంతో శోభ తెచ్చేవి. మోదుగు పూలతో రంగులు తయారు చేసుకుని హోలీ పండుగను జరుపుకునేవారు. మోదుగుపూలు ఈకాలంలో వచ్చే రోగాలకు దివ్యమైన ఔషధం.

కాటన్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం

- దాదాపుగా రూ.8 కోట్ల నష్టం



మాగనూర్ : నారాయణపేట జిల్లా మాగనూరు మండలం వడ్వాట్ గ్రామ సమీపంలోని బసవేశ్వర జిన్నింగ్, కాటన్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు ఈ మిల్లు ప్రారంభించి రెండు సంవత్సరాలు అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. శనివారం రాత్రి అందాజ 11:40 గంటలకు షార్ట్ సర్క్యూట్‌తో మిల్లు కాలిబూడిదైంది. ఆకస్మికంగా మంటలు చెలరేగడంతో మిల్లులో ఉన్న పత్తి బండల్స్, జిన్నింగ్ చేయడానికి తీసుకొచ్చిన విత్తనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన పక్క రైస్ మిల్లు కూలీలు మిల్లు దగ్గరకు పరుగులు తీశారు. అక్కడికి వచ్చి యజమానికి విషయం తెలిపారు. దీంతో యజమాని వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. నారాయణపేట, మక్తల్ నుంచి పెద్ద ఎత్తున ఫైర్ ఇంజిన్లు, తదితర వాటర్ ట్యాంకర్లను తెప్పించి మంటలు ఇతర మిల్లులకు వ్యాపించకుండా అదుపు చేశారు. మిల్లుతో పాటు, జిన్నింగ్ కోసం తెచ్చిన విత్తనాలు, పత్తి పూర్తిగా కాలిపోయాయి. దాదాపుగా రూ.8 కోట్ల నష్టం వాటిల్లినట్లు మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హుటా హుటీన మిల్లు దగ్గరికి చేరుకొని పూర్తిగా కాలిపోయిన మిల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో అగ్నిప్రమాదం జరగడం చాలా దురదృ ష్టకరం అని, ఈ ప్రమాదంలో బాధితులకు అన్ని రకా లుగా మద్దతు ఉంటానని ధైర్యం చెప్పారు. ఎమ్మె ల్యేతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శివరాం రెడ్డి, రఘు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

